క్లుప్తంగా

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేత



కిట్లు అందుకున్న గర్భిణులతో వైద్యులు

కుంటాల: గర్భిణులు తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలు పాటించాలని పీహెచ్‌సీ వైద్యురాలు శృతిరెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు తేజస్విని, స్టాఫ్‌నర్స్ సంతోషి రాణి, ఏఎన్ఎంలు సుజాత, విజయకుమారి, సక్కుబాయి, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ చలాన్లు చెల్లించాలి



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

ముధోల్: ప్రభుత్వం ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకొని వాహనదారులు పెండింగ్ చలాన్లు చెల్లించాలని ఎస్సై సాయికిరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా సరైన ధ్రువపత్రాల్లేని వాహనాలకు జరిమానాలు విధించారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

బ్లాంకెట్లు పంపిణీ



పేదలకు బ్లాంకెట్లు అందిస్తున్న సతీశ్‌రెడ్డి

కడెం: మండల కేంద్రంలో శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు సుమారు రూ.10వేల విలువైన బ్లాంకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్, వాజీద్‌ఖాన్, రఫీక్, భూషణం, ఇందూర్ నేత, సత్యంచారి, బబ్లూ, చాంద్‌పాషా తదితరులున్నారు.

మహిళా రైతులను ప్రోత్సహిస్తాం

కుంటాల: స్వయం సహాయక సంఘాల మహిళలకు సాగులో ప్రోత్సాహం అందిస్తామని డీపీఎం విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెంచికల్‌పాడ్ గ్రామంలో మహిళా రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. సాగు పెట్టుబడి కోసం రుణాల అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట ఏపీఎం అశోక్, మార్కెటింగ్ ఏపీఎం అర్జుబాయి, వీఓఏ సంపత్ తదితరులు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు అందిస్తున్న తహసీల్దార్

ఖానాపూర్: మండలంలోని అడవిసారంగాపూర్ పంచాయతీ పరిధిలోని రాజులమడుగు, అడవిసారంగాపూర్, జిల్లెడికుంట గ్రామాల్లోని 100 పేద కుటుంబాలకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ పరిమల్ భౌమిక్, వెంకటస్వామి, సుదర్శన్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ తదితరులున్నారు.

అక్షింతలు పంపిణీ

కుంటాల: మండలంలోని లింబా(బి) గ్రామంలో శుక్రవారం అయోధ్య రామయ్య అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. దౌనెల్లిలో గురువారం రాత్రి మహిళల మంగళహారతులు, భక్తుల భజనల నడుమ అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

లక్ష్మణచాంద: మండలంలోని పీచర జెడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీపై వెళ్లిన మిట్టపల్లి నర్సయ్య, సబిత అనే ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు సుధీర్‌రావు, శ్రీనివాస్, నర్సయ్యను సైతం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, ఎస్ఎంసీ చైర్మన్ అభిసారిక, విశ్రాంత ఉపాధ్యాయులు గంగారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యారాణి, సీఆర్పీ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- నిర్మల్‌లో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల నిరసన
- మూడో రోజుకు చేరిన దీక్ష
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- మద్దతు తెలిపిన బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు



కూరగాయల మార్కెట్ వద్ద..



నారాయణరెడ్డి మార్కెట్‌లో చెత్తాచెదారం

నిర్మల్‌టౌన్: తమకు పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని పట్టణంలోని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. మూడు రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్నారు. దీంతో పట్టణంలో ఎక్కడికక్కడ చెత్త కుప్పలుగా పేరుకుపోయి పారిశుధ్యం కరువైంది. దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.

మున్సిపాలిటీలో రెగ్యులర్ కార్మికులు 15 మంది.. కాంట్రాక్ట్ కార్మికులు 287 మంది ఉన్నారు. మున్సిపల్ అధికారులు రెగ్యులర్ సిబ్బందితో వీధులు శుభ్రం చేయించినా.. తక్కువ మంది ఉండడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది.

మూడు రోజులుగా నిరసన

తమకు మూడు నెలల జీతాలు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులు నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట మూడు రోజుల కిందట నిరసనకు దిగారు. జీతాలు ఇవ్వకుంటే పూట గడవడం కష్టంగా ఉందని.. పిల్లల ఖర్చులు, స్కూల్ ఫీజులు చెల్లించక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యుడు ఉదయించక ముందే రోడ్లు, డ్రెయినేజీలు శుభ్రం చేసే వీరికి మున్సిపల్ అధికారులు సకాలంలో జీతాలు చెల్లించాలని వేడుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ జీతాలు సకాలంలో ఇవ్వాలని కోరుతున్నారు.

మద్దతు తెలుపుతున్న నాయకులు

కాంట్రాక్టు కార్మికులు చేపడుతున్న నిరసనకు విపక్ష, స్వాపక్ష పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, కార్మిక సంఘాల నాయకులు కూడా మద్దతు తెలిపారు. నిధులను పక్కదారి పట్టించి జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని మున్సిపల్ కమిషనర్‌ను నిలదీశారు. జీతాలు విడుదల చేయకుంటే వారితోపాటు నిరాహార దీక్ష చేపడతామని తెలిపారు.

స్పందించని అధికారులు..

మూడు రోజులుగా నిరసన చేపడుతున్నా.. ఏ ఒక్క అధికారి స్పందించడం లేదు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని కార్మికులు వాపోతున్నారు.

కుటుంబపోషణకు ఇబ్బంది



మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మా జీతాలు మాకు ఇవ్వాలి. ప్రభుత్వం పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని చెప్పి స్పందించడం లేదు. జీతం రాక కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నాం. పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేదు. త్వరగా మా జీతాలు విడుదల చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

–ప్రశాంత్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుడు

బడ్జెట్ లేక చెల్లించలేకపోతున్నాం

మున్సిపల్‌లో బడ్జెట్ లేక జీతాలు పూర్తిగా చెల్లించలేకపోతున్నాం.192 మంది కార్మికులకు రెండు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. 45 మందికి నాలుగు నెలలు, 50 మందికి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వీరందరికీ శుక్రవారం ఒక నెల జీతం చెల్లించాం. ప్రస్తుతం రెగ్యులర్ ఉద్యోగులతో పట్టణాన్ని శుభ్రం చేయిస్తున్నాం. వీరి సమస్య పరిష్కారానికి కూడా కృషి చేస్తాం.

– సీవీఎన్ రాజు, మున్సిపల్ కమిషనర్

ఆరో రోజు.. దరఖాస్తుల జోరు

- గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన



తానూరు: వడ్గాంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్, అధికారులు



మామడ: తాండ్రలో పరిశీలిస్తున్న శ్రీహరిరావు

లోకేశ్వరం: మండలంలోని మన్మద్, నర్సింహనగర్ తండా గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన దరఖాస్తులను ఇన్‌చార్జి ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి స్వీకరించారు. ఎంపీడీవో సోలమాన్‌రాజ్, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ మోతీరాం, భోజన్న, భోజారెడ్డి, రాజన్న, లింగన్నలు ఉన్నారు.

దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తాం

తానూరు: గ్రామాల్లోని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని.. దశల వారీగా పరిష్కరిస్తామని ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్గాం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్, తహసీల్దార్ లింగంమూర్తి, శివాజీపటేల్, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌రావ్‌పటేల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సారంగాపూర్: మండలంలోని సోనాపూర్, రవీంద్రనగర్, కౌట్ల(బి), హనుమాన్‌తండా గ్రామాల్లో ప్రజల నుంచి జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి గంగాధరయ్య, సర్పంచులతో కలిసి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం హనుమాన్ తండాలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం పరిశీలించారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, సర్పంచులు పవార్ రాజేశ్, రామారావు, యశోద, రవీందర్, ఎంపీడీఓ సరోజ, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీవో తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

నిర్మల్‌టౌన్: అర్హులు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్‌లోని అంబేద్కర్ భవన్‌లో 32, 33 వార్డుల కోసం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇందులో కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మామడ: మండలంలోని తాండ్ర, వాస్తాపూర్, రాంపూర్ గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. తాండ్రలో స్వీకరణను డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు పరిశీలించారు. ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ తదితరులున్నారు.

భైంసాలో ప్రత్యేక కౌంటర్

భైంసాటౌన్: పట్టణంలో ప్రజాపాలనకు దరఖాస్తు చేసుకోలేనివారికి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. వార్డుల్లో దరఖాస్తు చేసుకోనివారు ఈనెల 6న సాయంత్రం 6 గంటలలోగా ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

ఆటలపోటీలతో మానసికోల్లాసం



కబడ్డీ ఆడుతున్న సీఐ మోహన్

ఖానాపూర్: క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని ఖానాపూర్ సీఐ మోహన్ అన్నారు. స్వామి వివేకానంద, సుభాశ్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను సీఐ ప్రారంభించారు. యువత చదువులో రాణిస్తూనే క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం యువకులతో కాసేపు ఆటలు ఆడారు. కార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ శివకుమార్, ప్రిన్సిపాల్ అహ్మద్, ఏబీవీపీ నాయకులు సాయి, ప్రణీత్, భూమేష్, శశాంక్, బన్నీ తదితరులు ఉన్నారు.

అధిక ధరలకు యూరియా విక్రయించొద్దు



రికార్డులు పరిశీలిస్తున్న ఏవో గణేశ్

లోకేశ్వరం: అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి గణేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో ఎరువుల బస్తాలను, రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ కొనుగోలు చేసిన ఎరువులు, పురుగు మందులకు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని రైతులకు సూచించారు.

ఈరోజు

జోనల్‌స్థాయి కబడ్డీ పోటీలు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 10 గంటలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్–14 జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించనున్నట్లు పీడీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని జట్లకు జోనల్‌స్థాయి పోటీలుంటాయని పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

లక్ష్మణచాంద: 33కేవీ లైన్ కింద చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. నర్సాపూర్ (డబ్ల్యూ), రాచాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

‘జన్‌మన్’ను సద్వినియోగం చేసుకోవాలి



ఖానాపూర్: కొలాంగూడలో గిరిజనులతో మాట్లాడుతున్న అధికారులు

ఖానాపూర్: గిరిజనుల అభివృద్ధికి పీఎం జన్‌మన్ పథకం రూపొందించారని.. సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పరిమళ్ భౌమిక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అడవిసారంగాపూర్ పంచాయతీ పరిధిలో ఉన్న కొలాంగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరై మాట్లాడారు. కొలాం గిరిజనులకు 11 రకాల సౌకర్యాలను కల్పించడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. కొలాం గిరిజనులకు ఆధార్, క్యాస్ట్ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్, పంటరుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు, ఇంటింటికీ కరెంట్, నల్లా కనెక్షన్, గర్భిణులకు ఆర్థికసాయం, ఉచితంగా నిత్యావసర సరుకులు, ఆయుష్మాన్ భారత్, బాలికలకు పౌష్టికాహారం, అందరికీ పక్కా ఇళ్లు వంటి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మడావి జంగుబాయి లింగు, ఉపసర్పంచ్ సీడాం మారుతి, ఐసీడీఎస్ సీడీపీవో సరిత, ఎంపీవో చంద్రశేఖర్, ఎఫ్ఆర్‌వో వినాయక్, ఉపాధ్యాయుడు రమణయ్య, కార్యదర్శి గంగాదేవి, ఎఫ్ఏ రమాదేవి, తదితరులు ఉన్నారు.

సోన్: మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో కొలాం, తోటి గిరిజనుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన్‌మన్ పథకంపై ఐటీడీఏ నోడల్ అధికారి వసంత్‌రావు, ఎంపీడీవో మోహన్‌రెడ్డి ఆదివాసీలకు అవగాహన కల్పించారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, ఎంపీఓ ఖలీల్ హైమద్, ఏఓ వినోద్, ఏఈఓ అంబాజీ, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

సారంగపూర్‌లో అవిశ్వాసం వీగేనా..?

- నేడు ఎంపీటీసీల బల ప్రదర్శన
- ఇప్పటికే ఎంపీపీ రాజీనామా.. వైస్ ఎంపీపీకి ఇన్‌చార్జి బాధ్యతలు



ఎంపీపీపై గత నెల 13న అవిశ్వాస తీర్మానం అందిస్తున్న బీజేపీ ఎంపీటీసీ సభ్యులు

సారంగపూర్: తనపై అవిశ్వాసం పెడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సారంగపూర్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనంతరం వైస్ ఎంపీపీ పతాని రాధకు జెడ్పీ సీఈఓ సుధీర్ ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు అప్పగించారు. కాగా అవిశ్వాసంపై మండల కేంద్రంలో శనివారం ఉదయం 11గంటలకు ఎంపీడీఓ సరోజ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మండలంలో మరోమారు అవిశాస్వంపై చర్చ మొదలైంది.

సారంగపూర్ మండలంలో మొత్తం 14మంది ఎంపీటీసీలున్నారు. ఇటీవల తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు బీజేపీలో చేరడంతో వారి వ్యూహం మేరకు గత నెల 13న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు ఆర్డీఓకు ప్రతిని అందజేశారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించి ఎంపీపీ మహిపాల్‌రెడ్డి తన రాజీనామాను జెడ్పీ సీఈఓకు అందజేశారు. రాజీనామాను ఆమోదించిన సీఈఓ తక్షణమే వైస్ ఎంపీపీ రాధకు ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో మూడు గంటల్లోనే బాధ్యతలను వైస్ ఎంపీపీకి అప్పగించారు.

క్యాంపు రాజకీయాలు...

బీజేపీకి చెందిన తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు తమ పార్టీ అభ్యర్థికి మద్దతుగా క్యాంపునకు వెళ్లారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే బీఆర్ఎస్‌కు తగిన సంఖ్యాబలం లేదు. దీంతో ఆ పార్టీ ఎంపీటీసీలు చేసేదేం లేక లోలోపల మంతనాలు ప్రారంభించారు. తమకు తెలిసిన వారితో ఎంపీటీసీలను తమ వైపు తిప్పుకునే దిశగా పావులు కదుపుతున్నారు. నేటి మండల ప్రత్యేక సమావేశంలో అవిశ్వాసం వీగిపోతే నిలదొక్కుకోగలుగుతారు. అవిశ్వాస తీర్మానం నెగ్గితే బీజేపీ ఎంపీటీసీలు మద్దతిచ్చే మలక్‌చించోలి ఎంపీటీసీ సరిత.. నూతన ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించే అవకాశాలున్నాయి.

కోర్టు నుంచి స్టే తెచ్చిన పతాని రాధ....?

ప్రస్తుతం ఇన్‌చార్జి ఎంపీపీగా కొనసాగుతున్న వైస్ ఎంపీపీ పతాని రాధ హైకోర్టును ఆశ్రయించినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే హైకోర్టు నుంచి స్టే తీసుకొస్తే మళ్లీ ఎంపీపీగా పతాని రాధ కొనసాగవచ్చని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

‘కార్మికులకు మద్దతుగా దీక్ష చేస్తాం’



కార్మికులకు నగదు ఇస్తున్న రాజేందర్

నిర్మల్‌టౌన్: పారిశుధ్య కార్మికులకు మూడు నెలల జీతాలను తక్షణం విడుదల చేయకుంటే వారికి మద్దతుగా నిరాహార దీక్ష చేపడతామని కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేందర్ అన్నారు. పట్టణంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన శుక్రవారం మూడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వంటావార్పు చేపట్టారు. ఈ కార్యక్రమానికయ్యే ఖర్చు రూ.20 వేలను అయ్యన్నగారి రాజేందర్ కార్మికులకు అందజేశారు. వారి నిరసనకు బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. అయ్యన్నగారి రాజేందర్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ బినామీలకు కాంట్రాక్టులు ఇచ్చి నిధులు మళ్లిస్తున్నారని.. కానీ కార్మికులకు మాత్రం జీతాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మేడారం ప్రదీప్, పురస్తు చిన్నయ్య, సైండ్ల శ్రీధర్, ఎడపెల్లి నరేందర్, నల్లూరి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు

విలీన మహాసభలు జయప్రదం చేయండి

లక్ష్మణచాంద: ఖమ్మంలో మార్చి నెల 3,4,5 తేదీల్లో జరిగే విప్లవ పార్టీల విలీన మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు గంగన్న పేర్కొన్నారు. సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ(ఎంఎల్), పీసీసీ, సీపీఐ(ఎంఎల్) రివల్యూషనరీ ఇన్షియేటివ్ పార్టీలు విప్లవోద్యమ నిర్మాణంలో ఒకే పార్టీగా ఏర్పడనున్నట్లు తెలిపారు. సభకు జిల్లా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. లక్ష్మి, గంగామణి, కవిత పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



హోమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్, భక్తులు



మంగళ హారతులతో మహిళలు

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలోని శ్రీ వీరాంజనేయ, రేణుక ఎల్లమ్మ, పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం వేదపండితులు భగవాన్ జోషి ఆధ్వర్యంలో ఉదయం స్వస్తివచనం, దేవతారాధన, హోమం, యంత్రమూర్తి స్థాపన, ఆరాధన, ప్రాణప్రతిష్ఠ, ధ్వజ బలి, పూర్ణాహుతి, సంప్రోక్షణ, అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ ఆప్క గజ్జారాం యాదవ్, మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్, వీడీసీ చైర్మన్ నాలం మహేందర్, ఎంపీటీసీ కట్ట రవి, సర్పంచ్ చంద్రకాంత్ పటేల్, ఎఫ్‌సీఐ సభ్యులు దీక్షిత్ పటేల్, మాజీ సర్పంచులు ఎగ్గం గజ్జారాం, జీవి రమణారావు, వెంగళరావు, సత్తయ్య, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా అయ్యప్ప పడిపూజ

కుంటాల: మండలంలోని లింబా(బి)గ్రామంలో శుక్రవారం కనుల పండువగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్యం, కుమార స్వామి చిత్రపటాలను అలంకరించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. గురుస్వామి జక్కని గజేందర్ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్ హాజరై పూజలు నిర్వహించారు. సర్పంచ్ పెద్దికాపు మల్లేష్, గురుస్వాములు, బాసర జెడ్పీటీసీ రమేష్, ఎఫ్‌సీఐ సభ్యులు దీక్షిత్ పటేల్, జీవి రమణారావు, వెంగళరావు, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి పల్లకిసేవ



పల్లకిసేవలో భక్తులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వైభవంగా గోదాదేవి పల్లకిసేవ నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవికి పూజలు చేశారు. అమ్మవారిని ఆలయం చుట్టూ పల్లకిలో ఊరేగించారు. అనంతరం వేదపండితులు అమ్మవారి విశిష్టతను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు

సన్మానం

లోకేశ్వరం: మండలంలోని రాజూర పంచాయతీలో శుక్రవారం ఇటీవల నియమితులైన బీజేవైఎం మండలాధ్యక్షుడు మంద గణేశ్‌ను బీజేపీ నాయకులు సన్మానించారు. నల్ల రమేశ్, అశోక్, రవి, వినీత్, విజయ్, ఆదిత్య, అనిల్, లక్ష్మణ్ తదితరులున్నారు.